News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :158 | ఖమ్మం | బుధవారం, జూలై 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## విచారణకు రాలేను..
### ఈడీని సమయం కోరిన రానా,మంచు లక్ష్మి

- నలుగురికి నోటీసులు జారీ చేసిన ఈడీ
- షూటింగ్ బిజీ కారణంగా సమయం కోరిన రానా దగ్గుబాటి
- తనకు కేటాయించిన తేదీన హాజరు కాలేనని సమాచారం ఇచ్చిన మంచు లక్ష్మి

బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణకు హాజరయ్యేందుకు సినీ నటులు రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి ఈడీని గడువు కోరారు. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరు కావాలని వీరితో పాటు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి విచారణకు హాజరు కావాల్సి ఉండగా, షూటింగ్ నిమిత్తం సమయం కావాలని ఆయన కోరారు. షూటింగ్ బిజీ కారణంగా తన షెడ్యూల్‌ను మార్చాలని విజ్ఞప్తి చేశారు. మంచు లక్ష్మి ఆగస్టు 13న ఈడీ అధికారుల ముందు హాజరు కావాల్సి ఉంది. అయితే, తాను కూడా ఆ రోజు హాజరు కాలేనని మంచు లక్ష్మి ఈడీకి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ప్రకాశ్ రాజ్ జులై 30న, విజయ్ దేవరకొండ ఆగస్టు 6న ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది.



# ఉచిత ప్రయాణాలు... 200 కోట్లు
## 'మహాలక్ష్మి' పథకం సరికొత్త రికార్డు

- ఆర్టీసీ జీరో టికెట్ల జారీలో కీలక మైలురాయి
- ఆడబిడ్డలకు అభినందనలు.. సీఎం రేవంత్‌రెడ్డి
- మహిళలకు రూ.6,671 కోట్ల ఆదా: మంత్రి పొన్నం




మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకానికి భారీ ఆదరణ లభిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలకు భద్రతను, ఆర్థిక ప్రయోజనాన్ని అందిస్తోంది. జులై 22 (మంగళవారం) నాటికి రాష్ట్రవ్యాప్తంగా 199.71 కోట్ల జీరో టికెట్లను ఆర్టీసీ జారీ చేసింది. బుధవారం ఈ సంఖ్య 200 కోట్లకు చేరుకుంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకంతో ఆర్టీసీ తీరు మారింది. గతంలో బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తి (ఓఆర్) 67 శాతం ఉండేది. ఆర్టీసీకి ప్రతినెలా భారీ నష్టాలు వచ్చేవి. ప్రయాణికుల కోసం డ్రైవర్, కండక్టర్లు ఎదురుచూసేవారు. మహాలక్ష్మి పథకం అమలుతో సగటు ఓఆర్ 95 శాతానికి పెరిగింది. వివరాలు 2లో..

## వెంటనే స్టార్ట్ చేయండి
### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి వివేక్ సూచన



మెదక్: ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని మంత్రి వివేక్ సూచించారు. మంగళవారం (జూలై 22) మెదక్ జిల్లా చేగుంటలో ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా సంద్రగు బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఫలహారం బండి ఊరేగింపు వేడుకలో మంత్రి వివేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహంకాళమ్మకు పూజలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వివరాలు 2లో..


## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తం.. కొత్త పేర్లు కూడా యాడ్ చేస్తం



హైదరాబాద్: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం (జూలై 22) హైదరాబాద్ కలెక్టరేట్?లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సీజనల్ వ్యాధులను అరికట్టడంపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి పొన్నం రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా యాడ్ చేసేందుకు అవకాశం కల్పించామని చెప్పారు. హైదరాబాద్?లో 43 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇంకా లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నాయన్నారు. వివరాలు 2లో..

## ఇది వేల కోట్ల కుంభకోణం...
### ఏ స్థాయి వరకు వెళుతుందో నాకు తెలియదు

- లిక్కర్ స్కాం కల్పిత కథ కాదని స్పష్టీకరణ
- సాక్ష్యాధారాలున్నాయని వెల్లడి



ఏపీలో జరిగిన లిక్కర్ స్కాం సాధారణమైనది కాదని, వేల కోట్ల కుంభకోణం జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ వ్యవహారం ఏ స్థాయి వరకు వెళుతుందో తనకు తెలియదని అన్నారు. ఈ కేసులో వివరాలు 2లో..

## ఏపీలో మారనున్న జిల్లాల పేర్లు : కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు




ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల పేర్లు మారనున్నాయి. చాలా రోజులుగా జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులను మార్చాలని డిమాండ్ వస్తుండటంతో.. జిల్లాల పేర్లు, సరిహద్దుల్లో మార్పు చేర్పులపై సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ మంగళవారం (జులై 22) ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం జిల్లాలు, మండలాలు, వివరాలు 2లో..

## ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం...

- తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ బోర్డు సమావేశం
- మీడియాకు వివరాలు తెలిపిన టీటీడీ ఛైర్మన్, ఈవో
- భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం
- ఒంటిమిట్ట రామాలయంలో అన్న ప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు
- 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ

వివరాలు 2లో..





## త్వరలోనే ట్యాంక్ బండ్‌పై దాశరథి విగ్రహం ఏర్పాటు చేస్తం

త్వరలోనే ట్యాంక్ బండ్?పై దాశరథి కృష్ణమాచర్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరిస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం (జూలై 22) తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో దాశరథి సాహితీ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. దాశరథి-2025 అవార్డు విజేత, ప్రముఖ కవిత అన్నవరం దేవేందర్‌కు పురస్కారం అందించారు. వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఫైట్ మోడ్ సీఎం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- ఢిల్లీకి వెళ్లడంలో అర్ధ సెంచరీ సాధించారన్న కవిత
- బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం

వివరాలు 2లో..



## మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట



- మిథున్ రెడ్డికి జైలులో ప్రత్యేక సదుపాయలకు ఆదేశాలు జారీ చేసిన కోర్టు
- రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిథున్ రెడ్డి
- వెస్ట్రన్ కమోడ్తో ఉన్న ప్రత్యేక గది ఏర్పాటుతో పాటు ఇతర సౌకర్యాలకు ఆదేశాలు

వివరాలు 2లో..




## జాతీయ స్థాయిలో కులగణన తెరపైకి రావడంలో తెలంగాణదే కీ రోల్

రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వివరాలు 2లో..

# ఉచిత ప్రయాణాలు... 200 కోట్లు

- మొదటి పేజి తరువాయి

జీరో టికెట్లు.. రీయింబర్స్‌మెంట్: మహిళలకు ఆర్టీసీ 'జీరో' టికెట్లను జారీ చేస్తోంది. టికెట్ల ఛార్జీల్ని రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్ చేస్తోంది. నెలకు రూ.358.79 కోట్ల చొప్పున 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.4,305.49 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది.

**పథకం విజయవంతం ఆనందకరం**

ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉంది. లబ్ధిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు. పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులకు, సిబ్బందికి, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు.

**'ఎక్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి**

**నేడు డిపోలు, బస్‌స్టేషన్లలో సంబరాలు: పొన్నం**

రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలు, 341 బస్‌స్టేషన్లలో బుధవారం సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సంబరాలకు స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్లు, వీఐపీలను ఆహ్వానించాలని ఆర్టీసీకి సూచించారు. 'మహాలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లోనే ఆర్టీసీ సిబ్బంది సమర్థంగా అమలు చేసి చూపారు. రోజూ సగటున 35 లక్షల మంది మహిళలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు' అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

**నన్ను పార్టీకి దూరం చేసే అధికారం మీకెక్కడిది**

**మురళీధరన్‌ను ప్రశ్నించిన శశిథరూర్**

దిల్లీ: తనను పార్టీ కార్యకలాపాలకు దూరం పెడతామంటూ కేరళకు చెందిన కాంగ్రెస్ నేత మురళీధరన్ చేసిన వ్యాఖ్యలపై తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ స్పందించారు. అలా చెప్పడానికి ఆయనకు ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. ఇటీవల శశిథరూర్ మాట్లాడుతూ... పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని పలుమార్లు ఉద్ఘాటించారు. దీనికి మురళీధరన్ స్పందిస్తూ.. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆయనను ఆహ్వానించబోమన్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై థరూర్ మాట్లాడుతూ... ఇలాంటి వాదనలు చేయడానికి వారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు.

**పథకం ప్రారంభం**

2023 డిసెంబరు 9. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో 19 నెలలుగా అమలు.

**రోజుకు 35 లక్షల మంది**

పథకానికి శ్రీకారం చుట్టిన మొదట్లో రోజుకు సగటున 14 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేవారు. ఇప్పుడా సంఖ్య 35 లక్షలకు పెరిగింది. హైదరాబాద్ నగరంలోనే నిత్యం 8 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఆయన ఈ రోజు కూడా ఢిల్లీకి వెళుతున్నారని, దేశ రాజధానికి వెళ్లడంలో ఆయన ఇప్పటికే అర్ధ సెంచరీ సాధించారని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గట్టిగా మాట్లాడాలని సూచించారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదని తెలిపారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను వారు కోరుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బీసీ బిడ్డలు వారిని వదిలి పెట్టరని హెచ్చరించారు.

బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతున్న మాటలు బాధాకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గతంలోనే పంపించినప్పటికీ రాష్ట్రపతి వద్ద పెండింగులో పెట్టి తిరిగి పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుకు మతపరమైన రంగు పులిమి బీజేపీ బిల్లును పాస్ చేయడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసని, తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ మరో రకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో

బీజేపీ 50 శాతానికి పైగా రిజర్వేషన్లను అమలు చేస్తోందని కవిత వెల్లడించారు.

దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి న్యాయస్థానాల పరిధిలో ఉందని సాకులు చెబుతోందని విమర్శించారు. బీసీ బిడ్డలను రిజర్వేషన్లకు దూరంగా ఉంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేయడం, కోర్టు ఆదేశాలతో ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించిన విషయం విదితమే. రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న మిథున్ రెడ్డికి స్వల్ప ఊరటనిచ్చేలా ఏసీబీ కోర్టు నిన్న ఆదేశాలు జారీ చేసింది.

జైలులో ప్రత్యేక వసతులు కల్పించాలని కోరుతూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపి కీలక ఆదేశాలు వెలువరించింది. జైలులో ప్రత్యేక వసతుల కల్పనకు కోర్టు అనుమతినిచ్చింది. వెస్ట్రన్ కమోడ్‌తో కూడిన ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడంతో పాటు ఒక సహాయకుడు, అవసరమైన మందులు, మంచం, దుప్పటి, దిండు, వాటర్ బాటిల్స్, కూలర్, పేపర్ పెన్ను, టేబుల్, ప్రొవిజన్ ఉంటే టీవీని అనుమతించాలని కోర్టు పేర్కొంది. పేపర్, వాటర్ బాటిల్స్, ఆహారం ఖర్చును మిథున్ రెడ్డి భరించాలని స్పష్టం చేసింది.

బయటి నుంచి ఆహారం తీసుకువస్తే అండర్ టేకింగ్ లెటర్ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జైలులో వైద్య వసతి కల్పించాలని, అవసరమైతే జైలు బయట వైద్య సౌకర్యం కల్పించాలని సూచించింది. న్యాయవాదులకు వారంలో మూడు సార్లు, బంధువులకు వారంలో రెండు సార్లు ములాఖత్‌లకు కోర్టు అనుమతినిచ్చింది.

## ఏపీలో మారనున్న జిల్లాల పేర్లు : కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- మొదటి పేజి తరువాయి

గ్రామాల సరిహద్దులు మార్పులు, చేర్పులపై అధ్యయనం చేయనుంది. కొన్ని చోట్ల జిల్లా కేంద్రాలను మార్చాలని, మరికొన్ని చోట్ల తమను పాత జిల్లాల్లోనే కొనసాగించాలని డిమాండ్లు కొనసాగుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల్లోని స్థానికులు విజ్ఞప్తులు చేశారు.నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలను కృష్ణా జిల్లాలోనే ఉంచాలనే డిమాండ్లున్నాయి. ప్రస్తుతం నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలు ఏలూరు జిల్లా పరిధిలో ఉన్నాయి. ఇక అన్నమయ్య జిల్లాకు రాయచోటి కాకుండా.. రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ వస్తోంది. అయితే స్థానికులు మాత్రం రాయచోటినే కొనసాగించాలని కోరుతున్నారు. ఆయా జిల్లాలకు కొందరి ప్రముఖ నేతల పేర్లు పెట్టాలని మరికొన్ని డిమాండ్లు వస్తున్నాయి. దీంతో వీటికి ఒక పరిష్కారం తీసుకురావాలనే ఉద్దేశంతో సబ్ కమిటీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం.

## ఇది వేల కోట్ల కుంభకోణం...

- మొదటి పేజి తరువాయి

జగన్ అరెస్ట్ పై కేంద్రం అనుమతి కావాలా? అనే విషయంపై తాను ఇప్పుడే ఏమీ చెప్పలేనని తెలిపారు. ఓ తెలుగు న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం అనేది కల్పిత కథ కాదని, మద్య నిషేధం చేస్తామని చెప్పి వేల కోట్ల వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇష్టం వచ్చిన కంపెనీలకు అనుమతులు ఇచ్చారని, పైగా కల్తీ మద్యం అమ్మారని మండిపడ్డారు. ఎంతోమంది చనిపోయారు, ఎంతోమంది నరాల జబ్బులతో బాధపడుతున్నారు... ఇవన్నీ కూడా లిక్కర్ స్కాంకు సాక్ష్యాధారాలే అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వైసీపీ నేతలు రప్పా రప్పా నరికేస్తాం, చంపేస్తాం అంటున్నారని... మధ్యయుగం నాటి మాటలు ఇప్పుడు మాట్లాడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. అయినా, జగన్ మళ్లీ గెలిస్తే ఏం చేస్తాడని పవన్ ప్రశ్నించారు.

## నాడు సాయం పొందాడు... నేడు సాయం చేసేందుకు ముందుకు వచ్చాడు... చంద్రబాబు ప్రశంసలు!

- 2016 సంవత్సరంలో విదేశీ విద్యా పథకం కింద ఐర్లాండ్ లో చదువుకున్న సాత్విక్
- ఇప్పుడు ఐర్లాండ్ లో వ్యాపారం
- నలుగురు విద్యార్థులకు స్కాలర్షిప్ ఇచ్చేందుకు చంద్రబాబును కలిసిన సాత్విక్



ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పేదల అభ్యున్నతికి ఉపయోగపడాలి... అప్పుడే ఆ పథకాలకు సార్థకత చేకూరుతుంది. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఇప్పుడు ఆ పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నాడు ఆర్థిక సాయం పొందిన చేతులు.. ఇప్పుడు పేదలకు సాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి.

మంగళవారం నాడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును యువ వ్యాపారవేత్త సాత్విక్ మురారి కలిశారు. 2016 సంవత్సరంలో విదేశీ విద్యా పథకం కింద ఐర్లాండ్ లో చదువుకోవడానికి నాటి టీడీపీ ప్రభుత్వం సహకరించిందని ముఖ్యమంత్రికి సాత్విక్ వివరించారు. ప్రభుత్వం అందించిన సాయంతో బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సులో ఐర్లాండులో ఎంఎస్ విద్యను అభ్యసించానని చెప్పారు. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం చేసిన తాను.. ఇప్పుడు ఐర్లాండ్ లో వ్యాపారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. నాడు ప్రభుత్వం నుంచి సాయం పొందిన తాను... ఇప్పుడు విదేశాల్లో చదవాలని ఆసక్తి చూపించే పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దశంతో ఉన్నట్టు సాత్విక్ చెప్పారు. ఈ మేరకు మెరిట్ కలిగిన పేద విద్యార్థులను ఎంపిక చేసి విదేశాల్లో వారికి చేయూతనిచ్చేలా స్కాలర్ షిప్ పేరుతో ఆర్థిక సాయం అందివ్వనున్నట్టు చెప్పారు. ఈ మేరకు తాము నలుగురు పేదలకు విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్ షిప్ అందించేందుకు ముందుకు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. తిరిగి సమాజానికి కొంత ఇవ్వాలి అనే ఆలోచన వచ్చిన యువకుడిని ప్రశంసించారు. సీఎంను కలిసిన వారిలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు స్వామిదాస్ ఉన్నారు.

## త్వరలోనే ట్యాంక్ బండ్‌పై దాశరథి విగ్రహం ఏర్పాటు చేస్తం

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. దాశరథి కృష్ణమాచర్య - 2025 అవార్డ్ అందుకున్న అన్నవరం దేవేందర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. సమాజాన్ని చైతన్య పరిచేవారే కవులు, రచయితలన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా కవులు ఉండకూడదని దాశరథి చెప్పారని.. అప్పుడే ప్రజల పక్షాన రచనలు పక్షపాతం లేకుండా రాయగలరన్నారు. అసమానతలు, దుర్మార్గ వ్యవస్థపై దాశరథి ఆనాడు తన కలం ద్వారా గళం విప్పారని కొనియాడారు. నిజాం నవాబు ఎన్ని ఇబ్బందులు పెట్టిన దాశరథి తలవంచలేదని.. అది ఆయన గొప్పతనమని ప్రశంసించారు. దాశరథి ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని అన్నారు. కవులకు రిటైర్మెంట్ ఉండదని.. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ నిలదీయాలని కోరారు. స్వతంత్ర ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు కవుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12వేల గ్రామ పంచాయతీల్లో దాశరథి పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## జాతీయ స్థాయిలో కులగణన తెరపైకి రావడంలో తెలంగాణదే కీ రోల్

- మొదటి పేజి తరువాయి

ముందకెళ్తామని స్పష్టం చేశారు. మంగళవారం (జూలై 22) సెక్రటేరియట్లో భట్టి మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్?లో ఉందని.. ఈ బిల్లుకు పార్లమెంట్లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తామని చెప్పారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా సపోర్ట్ చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో పవర్?లోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొదట కులగణన వద్దని దబాయించింది కానీ తెలంగాణ సర్కార్, రాహుల్ గాంధీ ఒత్తిడికి తలొగ్గి దేశవ్యాప్త జనగణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుల గణన నివేదికను కేబినెట్, శాసన సభలో ప్రవేశపెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ సర్కార్ చేసిన కులగణన దేశంలోనే చరిత్రాత్మకంగా మారిందన్నారు.

## వెంటనే స్టార్ట్ చేయండి

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళు తప్ప.. వేరే ఇండ్లే ఇవ్వలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయ్యాయని.. ఇండ్లు వచ్చిన వారు వెంటనే నిర్మాణం స్టార్ట్ చేయాలని సూచించారు. త్వరలోనే మరో 3500 ఇల్లు రాబోతున్నాయని నియోజకవర్గ ప్రజలకు శుభవార్త చెప్పారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేద ప్రజలకు రూ.10 లక్షల వైద్యం అందిస్తున్నామని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.9 వేల కోట్ల రూపాయలతో రేషన్ ద్వారా సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. రూ.23 వేల కోట్లతో రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తం.. కొత్త పేర్లు కూడా యాడ్ చేస్తం

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ జిల్లాల్లో అర్హుల ఎంపిక ప్రక్రియ కొంత ఆలస్యంగా జరుగుతుందని.. పెండింగ్ అప్లికేషన్ ప్రాసెస్ వెరిఫికేషన్ తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఎక్కడ జాప్యం చేయకుండా..

సివిల్ సప్లయ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయం చేసుకొని వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

## ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం...

తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండేలా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నిర్మాణం

తిరుమలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వైకుంఠం

క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం ఈ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను అంచనా వేసేందుకు కమిటీ ఏర్పాటు

అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల ద్వారా తిరుమల కొండపైకి వచ్చే వారి కోసం మెరుగైన వసతులు

టీటీడీలో 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ. ఫైలు ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయం

ఒంటిమిట్ట రామాలయంలో అన్నప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు కేటాయింపు

కొత్తగా 700 వేదపారాయణదారులు ఉద్యోగాల కల్పన

ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాల నిర్మాణం

కోసం శ్రీవాణి ట్రస్ట్ నిధుల విడుదల

320 ఆలయాలకు ఉచితంగా మైక్ సెట్ల అందజేత

దేవాదాయ శాఖ సిఫారసుతో 600 మందికి నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి

తిరుమలలో భక్తులు వేచి ఉండేందుకు తగిన నిర్మాణాల కోసం కన్సల్టెన్సీ నియామకం

శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధికి కన్సల్టెన్సీ నియామకం

# ఎన్ పీఎస్ ఎస్ తో రైతులు పురుగుమందుల రిటైలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారా..?


- వ్యవసాయ ఉత్పాదకత పెంచడంలో, తెలంగాణలో తెగుళ్ల నిర్ధారణ ఎలా ఉండబోతోంది?
- రైతులకు అవగాహన కల్పించేందుకు, వివరాలు తెలుగు లో తెచ్చేందుకు చేపడుతున్న ప్రణాళికలు ఏంటి?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి,ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ ఎస్) ద్వారా రైతులు పురుగుమందుల రిటైలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారా..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచడంలో, తెలంగాణలో తెగుళ్ల నిర్ధారణ ఎలా ఉండబోతోంది అని, తెలంగాణలోని రైతులకు అవగాహన అవగాహన కల్పించేందుకు, వివరాలను స్థానిక భాషల్లో తెచ్చేందుకు చేపడుతున్న ప్రణాళికలు ఏంటి అని లిఖితపూర్వకంగా కోరారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు.

దేశవ్యాప్తంగా 2024 ఆగస్టు 15న జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ఎస్) ప్రారంభమైంది. ఈ వ్యవస్థ తెగుళ్ల గుర్తింపు కోసం కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం ( ఏఐఎంఎల్) వంటి తాజా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తుంది. తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాలలోని రైతులకు 65 పంటలలో తెగుళ్ల నివారణ సలహాలను అందిస్తుంది. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ కూడా ఉన్నాయి. ఇప్పటికే..పత్తి, వరి, మొక్కజొన్న, మిరప, గోధుమ, సోయాబీన్, చెరకు, కంది, అరటి, దానిమ్మ, టమోటా, వంకాయ, మామిడి వంటి 31 ప్రధాన పంటలకు తెగులు నిర్వహణ సలహాలు జారీ చేయబడుతున్నాయి. రైతుల ప్రయోజనం కోసం ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, పంజాబీ మరియు ఒడియా అనే ఐదు భాషలలో 10,713 తెగులు నిర్వహణ సలహాలు జారీ చేయబడ్డాయి.

కేంద్ర సమీకృత తెగులు నిర్వహణ కేంద్రాలు (సీపీఎంసీ), కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే), రాష్ట్ర వ్యవసాయ విభాగాల ద్వారా రైతులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు తెగులు గుర్తింపు, పురుగుమందుల వాడకం, అవగాహన కల్పించడానికి వివిధ శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది.

ఇంకా, సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ (సీఐపీఎంసీ) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 32 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. తెలుగులో బుక్‌లెట్‌ను రైతులకు పంపిణీ చేశారు. "రైతు నేస్తం" పేరిట కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించింది, 1,034 రైతు వేదికల్లో ఎన్ పీ ఎస్ఎస్ శిక్షణ కార్యక్రమాలు ఇప్పటివరకు జరిగాయి.



## మెదక్ కలెక్టర్ ను కలిసిన నాలుగో తరగతి ఉద్యోగ సంఘాలు

**జూలై 22 ( సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జలగం ప్రసాద్, రిజ్వాన్, సహాయ అధ్యక్షులు జక్కుల శ్రీను, చిన్న పోచయ్య, ఉపాధ్యక్షురాలు ప్రసన్న కుమారి, స్వప్న, సంయుక్త కార్యదర్శి షేక్ ఫరీద్ మహమ్మద్,తదితరులు మంగళవారం కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ నగేష్, కసిశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో పెంటయ్య , ప్రభాకర్ , శకుంతల , సిద్ధిరాములు, సాయిలు, స్వప్న, కుమార్, రాములు, మహేష్, బాగులు, లక్ష్మీ, మధు , నల్ల పోచయ్య , రెవెన్యూ సప్న తదితరులు ఉన్నారు.

## జూలై 26, 27 తేదీల్లో సిపిఐ జిల్లా మహాసభలు.

- సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్)జూలై 22,** టేకులపల్లి మండల సిపిఐ కార్యదర్శి వర్గం సమావేశం అయిత శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్ మాట్లాడుతూ జూలై 26, 27 తేదీల్లో అశ్వరావుపేటలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఐ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన అశ్వరావుపేటలో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని. ఈ సభకు పార్టీ శ్రేణులు. కార్యకర్తలు. ప్రజా సంఘాల బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా మహాసభలో భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన. జిల్లా అభివృద్ధి సాధన. రానున్న ముందు రోజుల్లో కార్యాచరణను నిర్ణయిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు అయిత శ్రీరాములు. ఎజ్జు భాస్కర్. గూగులోత్ శ్రీను. కర్లపూడి సుందర్ పాల్. జి సోనీ తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి ఐదువేల ఒక్క రూపాయల.

- విరాళం అందజేసిన.
- మత్స్యగిరి గుట్ట మాజీ డైరెక్టర్, ఆరూరు యాదవ సంఘం మాజీ అధ్యక్షులు, కసిరబోయిన లింగయ్య.




**సి కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జులై 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కసిరబోయిన లింగయ్య యాదవ్, ఆయన సొంత నిధులు అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి 5001 విరాళం అందజేసినారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జినుకల దానయ్య పోలేపాక చెమ్మయ్య మండలం ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ ఎంపీటీసీ పోలె పాక చంద్రయ్య ఆవుల అంజయ్య కసిర బోయిన నరసింహ కసిర బోయిన మహేష్ ఎర్ర స్వామి నిమ్మల బిక్షపతి జక్కుల ఐలయ్య మహేష్ కసిరబోయిన బుజ్జమ్మ పిన్నింటి శేఖర్ రెడ్డి సుక్క రామచంద్రం లింగయ్య రామచంద్రయ్య గడ్డల కొమురయ్య బత్తిని గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవనాన్ని, ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు బిక్షపతి



**జూలై 22, ( సీ కే న్యూస్) చేగుంట:**నర్సింగ్ మండలం, బీంరావుపల్లి, గ్రామంలో , ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 20 లక్షల తో నూతనంగా నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ ను జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ప్రారంభించారు, అనంతరం జిల్లా అధ్యక్షులకు, వివిధ మండలాల అధ్యక్షులకు, మండల నాయకులకు, గ్రామ ముదిరాజ్ సంఘం తరఫున శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో నర్సింగ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ ఐ మిస్బావద్దీన్ , గ్రామ మాజీ సర్పంచ్ కాపు ఎల్లమ్మ, రవి,గ్రామ పంచాయతీ సెక్రటరీ జగదీష్, వివిధ గ్రామాల అధ్యక్షులు బోండ్ల నర్సిములు, ఆంజనేయులు, బోయిని ప్రవీణ్, యాదగిరి,కిష్టయ్య, మహేష్, పోచయ్య, బిక్షపతి, దాస్, బాబు, బషణం, జనార్దన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యపై ఏఐ ప్రభావాలు ఎలా ఉండబోతున్నాయి..?



- చాట్- జీపీటీ వంటి ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ప్రమేయం పెరుగుతున్నందున కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఢిల్లీ ఉన్నత విద్యపై కృత్రిమ మేధ ( ఏఐ ) ప్రభావాలు ఎలా ఉండనున్నాయి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సోమవారం ప్రశ్నించారు. చాట్ - జీపీటీ ఏఐ ఆధారిత సాఫ్ట్ వేర్ ప్రమేయం పెరుగుతున్నందున తీసుకున్న చర్యలు ఏంటి..? అని లిఖితపూర్వకంగా కోరారు. దీనికి కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుఖాంత ముజుందార్ సమాధానమిచ్చారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020ని ప్రారంభించింది. విద్యార్థులలో ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సు, పర్యావరణ విద్య, ప్రపంచ పౌరసత్వ విద్య ( జిసిఈడి) మొదలైన సమకాలీన విషయాలను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. వాతావరణ మార్పు, డిజిటల్ మార్కెట్ విస్తరణ, కృత్రిమ మేధస్సు పెరుగుదల వంటి వేగవంతమైన మార్పుల కారణంగా బలమైన పరిశోధనా పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం కూడా ఎన్ఈపీ లక్ష్యం.

సాంకేతిక విద్యలో ఏఐను ప్రోత్సహించడానికి..ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ( ఏఐసిటిఈ) ఐటీ ప్రోగ్రామ్‌లకు జోడించింది. మెకానికల్, సివిల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వంటి నాన్-కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్ ల కోసం ప్రత్యేక ఏఐ కోర్సులు రూపొందించబడ్డాయి.

ఇవి వాటి రంగాలలో అల్ అప్లికేషన్‌లను ఏకీకృతం చేస్తాయి. 2021లో డేటా సైన్స్ కోసం ఒక నమూనా పాఠ్యాంశాలను సిద్ధం చేసింది. అధ్యాపకులు కొత్త టెక్నాలజీలతో ముందుకు సాగడానికి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను కూడా నిర్వహిస్తున్నాం.

విద్యా మంత్రిత్వ శాఖ యొక్క స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్ లెర్నింగ్ ఫర్ యంగ్ ఆస్పైరింగ్ మైండ్స్ (ఎస్ డబ్ల్యూ ఏవైఏఎం) 110 కి పైగా ఉచిత ఏఐ -సంబంధిత కోర్సులను అందించింది. వీటిని ఐఐటీలు, ఐఐఎస్ సి వంటి ప్రముఖ సంస్థలు నిర్వహిస్తాయి. ఇప్పటి వరకు 41.2 లక్షలకు పైగా విద్యార్థులు ఈ కోర్సులలో చేరారు.

2023-24 ఆర్థిక సంవత్సరం నుండి 2027-28 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం రూ. 990 కోట్ల వ్యయంతో ఆరోగ్యం, వ్యవసాయంపై కృత్రిమ మేధస్సులో మూడు కేంద్రాల ( సీఈఓ ఈఎస్)ఏర్పాటుకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

భారత ప్రభుత్వం మార్చి 7, 2024న "ఇండియా ఏఐ " మిషన్‌ను ప్రారంభించింది. కృత్రిమ మేధస్సులో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంచాలనేది లక్ష్యం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ( ఎంఎం టిటిపి)ని అమలు చేస్తున్నాం. విద్యా మరియు వృత్తిపరమైన పద్ధతులలో బాధ్యతాయుతంగా అధ్యాపకులను సిద్ధం చేసేలా వ్యవస్థను నడుపుతున్నాం.

## ఏరువా అంజయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు నెంబరు ఏరువ అంజయ్య అనారోగ్యం చేత మృతి చెందినారు, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం సమక్షంలో కమిటీ సభ్యులు అందరూ కలిసి అంజయ్య కుటుంబాన్ని కి సానుభూతి తెలిపినారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంచినీళ్ల కోసం బోరు వేయించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా మంచినీళ్ల కోసం పాఠశాల దగ్గర బోరు వేయించినారు,ఎమ్మెల్యే సహకారంతో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం సమక్షంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామం పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొని బోరు వేయించినారు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు,

### ఏడాదిన్నరలో కొండంత చేశాం-

## గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలో కొండంత అభివృద్ధి పనులు చేసినా,గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అన్నారు. ప్రభుత్వం సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి.అప్పుడే ప్రభుత్వం ఏం చేస్తుందనేది ప్రజలకు తెలుస్తుందన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ %ఛ% పి.ఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక ,ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ తో కలిసి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నాడు పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ చెయ్యని పనులను కూడా చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని...నేడు ప్రతిపక్షంలో కూడా ఆ పార్టీ అదే పద్ధతిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతుంది అని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని అన్నారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు.

ఇచ్చిన హామీలనే గాక ఇతర ఎన్నో పథాలను చేపట్టామని, 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు.ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ , డిప్యూటీ డైరెక్టర్ మధు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ , చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని మంత్రి అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని మంత్రి హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని, ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు ఉన్నాయన్నారు. వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు, లైసెన్స్ డ్ సర్వేయర్లకు నిర్వహించే పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఏ సమస్య తలెత్తకుండా చూడాలి**

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి గారు అన్నారు. ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఏ సమస్య రాకుండా చూడాలని, అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు.

# రైతు గా మారిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి:** మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉంది.. రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అని అన్నారు

మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలయం అని అన్నారు

మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అని అన్నారు

గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది అని అన్నారు

కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు క్యాబినెట్ అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు , బీసీ రిజర్వేషన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇలా అనేక సంక్షేమాలను పేదలకు అందించింది అని అన్నారు..

ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి.. మన చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి అని కోరారు..

ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# యూరియా కొరతను నివారించండి

- పూర్తి స్థాయిలో సాగునీటిని విడుదల చేయండి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్




**సి కె న్యూస్ ప్రతినిధి:** వర్షాలు పడడంతో మెట్ట పంటలతో పాటు ఇతర పంటలకు కూడా యూరియా అవసరం ఏర్పడిందని యూరియా కొరత రాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం -సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూ గత 15 రోజులుగా జిల్లాలో సరైన వర్షాలు లేకపోవడంతో రసాయనిక ఎరువుల వాడకం లేదని గడిచిన మూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రైతులు రసాయనిక ఎరువులను వాడుతున్నారని పత్తి, మొక్కజొన్న, ఇతర మెట్ట పంటలతో పాటు వర్షాల రాకతో వరి నాట్లు కూడా మొదలు కావడంతో యూరియా అవసరం పెరిగిందన్నారు. ప్రతి మండలంలోనూ ఎక్కువ సంఖ్యలో యూరియా విక్రయించే దుకాణాలను ఏర్పాటు చేయాలని పిఏ సిఎస్ ద్వారా యూరియాను విక్రయించేవిధంగా చర్యలు తీసుకోవాలని గోవిందరావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగు చేస్తున్నారని, సాగర్ కాలువకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు రైతుల అవసరాలను గుర్తెరిగి తగు సూచనలు -ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డి ఓ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి:** నూతన రేషన్ కార్డ్స్ మరియు భూ భారతి చట్టం కింద గ్రామ సభలు నిర్వహించి ప్రజలు నుండి అందిన పిర్యాదులు గురించి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ రెవిన్యూ అధికారులు లతో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి అందించనున్న నూతన రేషన్ కార్డ్స్ గురించి అధికారులు ద్వారా వివరాలను సేకరించారు

భూ భారతి చట్టం అమలు లో భాగంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజలు నుండి తీసుకున్న దరఖాస్తు ల వివరాలు మరియు ఆ దరఖాస్తు ల్లో ఎన్ని సమస్యలు పరిస్కారం జరిగాయి అని పెండింగ్ లో వున్న రికార్డ్స్, దరఖాస్తు లు గురించి రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించరు. అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు, రేషన్ కార్డ్స్ అందాలి అని, రేషన్ కార్డ్స్ విషయం లో ఎటువంటి అవకతవకలు జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలం తహశీల్దార్ లు, డి టి ఓ లు, ఆర్ ఐ లు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..

# కరెంటు కష్టాలు తీర్చండి

- మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి
- శంకరంపేట్ (అ) మండల కేంద్రంలో కరెంటు కష్టాలు తీర్చాలని ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి వ్యవసాయానికి గాని గృహాలకు గాని సరైన నాణ్యమైన కరెంటు ఇవ్వడం లేదని సకాలంలో వర్షాలు కురవకపోగా ఈ ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వకపోవడం వలన రైతుల మోటర్లు కాలిపోయి వరి మరియు ఇతర పంటలు వేసిన రైతుల పంటలు ఎండిపోతున్నాయని వారు వాటి రిపేరింగ్ కి సమయానికి కేటాయించాల్సి వస్తుంది అని తెలిపారు.

గత మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నప్పుడు తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు పోకుండా వ్యవసాయానికి మరియు వినియోగానికి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించామని తెలిపారు.

ఈ చేతకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రజల మరియు రైతులకు గుసపెడుతూ వారి ఉసురు పోసుకుంటుందని ధ్వజమెత్తారు.

వెంటనే ఈ ప్రభుత్వం స్థానిక ఎంపీ మరియు ఎమ్మెల్యే గారు రైతుల కరెంటు కష్టాలు తీర్చి వారికి నాణ్యమైన విద్యుత్ను అందించి మీకు ప్రజలు గెలిపించినందుకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో భారీగా నిరసనలు తెలిపి వారికి మద్దతుగా నిలుస్తాము.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్నబడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసింది అని తెలిపారు.

ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువకులు,కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీ ఆర్ యస్ పార్టీ కి భారీ షాక్

- సత్తుపల్లి నియోజకవర్గం లో బి ఆర్ యస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరిన 100 మంది కుటుంబ సభ్యులు



**సి కె న్యూస్ ప్రతినిధి:** సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామం నుండి 100 మంది కి కాంగ్రెస్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి.

సిద్దారం గ్రామ కాంగ్రెస్ నాయకులు గోళ్లమూడి మధు బాబు, మట్టా చెన్నారావు, గోళ్లమూడి కృష్ణయ్య, కిన్నెర రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు నిర్వహించటం జరిగింది....

కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారి వివరాలు కొండా వినయ్, గద్దెల రామకృష్ణ, తడికమల్ల ప్రసాద్, గద్దెల బాలకృష్ణ, గోళ్లమూడి నరసింహా రావు మరియు సిద్దారం గ్రామం నుండి మొత్తం 100 మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది....

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు భట్టి , తుమ్మల , పొంగులేటి మరియు ఇతర క్యాబినెట్ మంత్రివర్యులు ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర%శీ% లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజమైన పేద ప్రజలకు అందుతున్న తరుణం లో మరియు సత్తుపల్లి నియోజకవర్గం మరి ఎన్నడూ లేని విదంగా జరుగుతున్న అభివృద్ధి కి మేచ్చి కాంగ్రెస్ పార్టీ లోకి ఈ సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, కమల్ పాషా, సిద్దారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# తల్లాడ లో వనమహొత్సవ కార్యక్రమానికి స్థల పరిశీలన



**తల్లాడ జూలై 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ఎండిఓ ఆధ్వర్యంలో వన మహొత్సవ కార్యక్రమానికి స్థల పరిశీలన

వన మహొత్సవానికి స్థల పరిశీలన

తల్లాడ మండలం తల్లాడ మేజర్ పంచాయతీ లో వన మహొత్సవానికి అవసరమైన స్థలాన్ని తల్లాడ - కొత్తగూడెం రోడ్డు లో ఉన్న సప్తగిరి వెంచర్ నందు ఎంపీడీవో సురేష్ బాబు పరిశీలించి మొక్కలు నాటడానికి అనుకూలంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు తో పాటు ఈజియస్ ఏపీఓ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, సప్తగిరి వెంచర్ ప్రొప్రైటర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శిగా నల్లమోతు మోహన్ రావు..



**తల్లాడ జులై 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శిగా మండలంలోని గోపాలపేట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఎన్నికయ్యారు. బుధవారం తల్లాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయనను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తనను నియమించినందుకు జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ (కొత్తగూడెం) కళాశాల లో ఘనంగా దాశరథి శత జయంతి ఉత్సవాలు..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,**
.తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం లో మంగళవారం ప్రముఖ కవి అభ్యుదయ వాది ఐనా దాశరథి కృషమాచార్యులు శత జయంతి సందర్భంగా వారి పుట్టిన రోజును పురస్కరించు కొని విద్యార్థులు వారి రచనలను, వారి పాటలు వారు తెలంగాణ ఉద్యమం లో పాలొగొన్న తీరు తమదయినా రీతిలో ఉపన్యాసాలు ఇచ్చి ఆకర్షి%శీ%చారు. తెలుగు శాఖ వారి సహాయ సహకారాలతో దాశరథి వారి శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బోయినా ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమీది రాజన్ బాబు కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి కొండా సురేఖ మురళీ

- కొండమీది అనంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు



**సి కె న్యూస్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 40 వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి ఫౌండేషన్ కన్నతల్లి వృద్ధాశ్రమం ( చైర్మన్) కొండ మీది రాజన్ బాబు వారి తల్లి కొండమీది అనంతమ్మ గురువారం రోజున మరణించిన వార్త తెలుసుకొని మంగళవారం రోజు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతం లో వారి నివాస గృహానికి చేరుకొని కొండమీది అనంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులైన కన్నతల్లి ఫౌండేషన్, మరియు వృద్ధాశ్రమం కొండమీది రాజన్ బాబు మరియు కొండమీది రమేష్ బాబు మీకు కొండా కుటుంబం అండగా ఉంటుందని చెప్పారు రాష్ట్ర దేవాదాయ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ. అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ నేపథ్యం స్థితిగతులు ఆర్థిక స్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తనపై ఉన్నదని మరణించిన వారి కుటుంబానికి అండగా ఉంటామని తూర్పు నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు, ప్రజలకు సమస్య వచ్చిన ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ తూర్పు కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామి మాజీ కార్పొరేటర్లు బత్తిని వసుంధర కేడల పద్మ జనార్ధన్ నాగపూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు కేడల జనార్ధన్ మంతెన సునీత నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న నాగపురి సంజయ్ బాబు దాసి రాందేవ్ బత్తిని అఖిల్ గౌడ్ కోడూరు బిక్షపతి నాగపురి బొందయ్య పోశాల మల్లేశం దాసరి సుధాకర్ జడల శ్రీనివాస్ ఎలగొండ రవి పసునూరి రమేష్ బైరగొని మనోహర్ ఓంకార్ బత్తిని నవీన్ చందు తాళ్ల పెల్లి సంధ్య కొండమీది రమేష్ బాబు రాముల సదానందం తదితరులు పాల్గొన్నారు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,** టేకులపల్లి మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ గారు వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు.

అదే విధంగా పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

**మంత్రులను,అధికారులను ఆహ్వానించిన ఐజెయు నేతలు**

**సభకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులంతా తరలి రావాలని విజ్ఞప్తి**



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె-ఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో కోరారు.ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్,రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదిప్,జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు ) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సభకు వైరాలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కోన్నారు.మంగళవారం వైరాలో శభరి గార్డెన్ లో సభవేధికను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ను కలిసి వారిరువురిని విశిష్ట అతిథులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లా సమాచార ,పౌరసంబంధాల శాఖ అధికారి ఎండి గౌస్ అలీని కూడా అతిథిగా ఆహ్వానించామన్నారు.గడిచిన ఆరవై ఏళ్ళ నుంచి జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్,నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్,జనార్ధన చారి,కోశాధికారి ఏలూరి వేణు,ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ ,బుర్రి శ్రీనివాస్ ,వైరా ఆహ్వాన కమిటి అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి రాజారావు, ఎన్ టి వి శ్రీను,ఐ న్యూస్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది.



కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 22,** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ నందు ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్సును వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించిన ప్రగతి నివేదికలను సభకు వివరించారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పలు మహిళా అభ్యున్నతి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని, ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల సవరణలు మరియు చేరికలు కూడా చేపట్టారన్నారు. ఈనెల 25 నుంచి 10 వ తారీకు వరకు ప్రతి మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని,




తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మహిళల శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మరియు పాల్వంచ మండలాల్లో మొత్తం 2984 మహిళా సంఘాల లో 29,801 సంఘ సభ్యులు ఉండగా,

బ్యాంకు లింకేజ్: ద్వారా 157 స్వయం సహాయక సంఘాలకు 18 కోట్ల 27 లక్షలు.

వడ్డీ లేని రుణాలు :2100 స్వయం సహాయ సంఘాలకు రెండు కోట్ల 36 లక్షలు.

లోన్ బీమా: ఈ పథకం ద్వారా 7 కి 5,90, 448 రూపాయలు.

ప్రమాద భీమ: ఈ పథకం క్రింద -01 కి 10,00,000 రూపాయలు.

మహాలక్ష్మి పథకం: ద్వారా పాల్వంచ మండలంలో ఒక బస్సుకు 69,468 రూపాయల చెక్కులను శాసనసభ్యుని చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, తాసిల్దార్ లు కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి, మహిళా సంఘాలు సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బోనాలు పండుగ.



జరుపుకున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ (కొత్తగూడెం) కళాశాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,**మంగళవారం సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బోయినా ఝాన్సీ రాణి సమక్షంలో బోనాలు పండుగ నీ ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థినిలు అందరూ కలసి బోనం తయారు చేసి అమ్మ వారికీ సమర్పించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందరూ ఊత్సహంగా పాల్గోని బోనాల పండగని అంగరంగ వైభవంగా నిర్వహించు కొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాలు పండుగ.

**జరుపుకున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ (కొత్తగూడెం) కళాశాల.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,**మంగళవారం సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బోయినా ఝాన్సీ రాణి సమక్షంలో బోనాలు పండుగ నీ ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థినిలు అందరూ కలసి బోనం తయారు చేసి అమ్మ వారికీ సమర్పించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందరూ ఊత్సహంగా పాల్గోని బోనాల పండగని అంగరంగ వైభవంగా నిర్వహించు కొన్నారు.



# వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడండి.

గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,** భద్రాచలం పట్టణంలో వీధి కుక్కల సమస్య తీవ్ర రూపం దాల్చడంతో, స్థానిక ప్రజలు మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో సుమారు 4 వేల వీధి కుక్కలు సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని, వీటి నుండి రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వీధిలో 15 నుండి 30 కుక్కలు సంచరిస్తున్నాయని, ఇవి రోడ్లపైకి వచ్చే ప్రజలపై దాడి చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. సోమవారం ఒక్క రోజులోనే వీధి కుక్కలు ఆరుగురు కరిచాయని తెలిపారు. గత 30 రోజుల్లో సుమారు 170 మందిపై వీధి కుక్కలు దాడి చేసినట్లు వెల్లడించారు. ఈ సమస్యను అదుపు చేయకపోతే, 4 వేల కుక్కల సంఖ్య 40 వేలకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు, వృద్ధులు సహా అందరి భద్రత కోసం వీధి కుక్కలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో పరిమి సోమశేఖర్, విజ్జిగిరి రాజా కిరణ్, తంబళ్ల కృష్ణారావు, రాధాకృష్ణ, జానీ, బలరాజా , మీసాల గోపి, కోకిరాల రవి, ఎస్కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్ , మోతే కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,** ఇటీవల జూలూరుపాడు మండలంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వాలి ఉల్లా ఖాద్రి, రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ నానబాల రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్ మరియు మోతే కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏఐవైఎఫ్ బలోపేతాని కి కృషి చేస్తామన్నారు అదేవిధంగా మాకు ఈ బాధ్యతలు అప్పగించినందున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ భాష ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వాలీ ఉల్లా ఖాద్రి, ధర్మేందర్ మరియు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫాయుమ్ దాదా లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ మహాసభలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్కె ఖయ్యూం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రౌతు సురేష్, ఎస్ కె జావిద్, మజ్జిగ రణధీర్, ఎస్ కె రసూల్, బానోతు శ్రీను ఎన్నికయ్యారు.

## గెస్ట్ ఫ్యాకల్టీకి ఈనెల 25న ఇంటర్వ్యూలు....




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,**ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో ఖాళీగా ఉన్నటువంటి అతిథి అధ్యాపకుల పోస్టులకు ఈ నెల 25వతేదీన (శుక్రవారం) ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కొత్తగూడెం లో ఉన్నటువంటి శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. పీహెచ్డీ/నెట్/సెట్ అర్హత కలిగి ఉన్నటువంటి వారికి ప్రాధాన్యత ఉంటుందని, అదే విధంగా అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో ఓసి,బిసి వారికి పీజీలో 55 శాతం మార్కులతోనూ ఎస్సీ,ఎస్టీ వారు పీజిలో 50 శాతం మార్కులను కలిగి ఉన్న వారు మాత్రమే అర్హులని ఆమె తెలియజేశారు. ఇంటర్వ్యూలు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించబడును. సబ్జెక్టుల వారీగా పోస్టులు ఖాళీలు ఇలా ఉన్నాయి. కెమిస్ట్రీ-01, డైరీ సైన్స్-1,కామర్స్-01, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-03, ఎకనామిక్స్-02, ఇంగ్లీష్-02, హిందీ-01, హిస్టరీ-01, ఫిజిక్స్-01, పొలిటికల్ సైన్స్-01, తెలుగు-01, జువాలజీ-01 మొత్తం 16 పోస్టులు ఉన్నాయి.

# భద్రాచలం డిగ్రీ కాలేజ్ నందు న్యాయ అవగాహన సదస్సు.

- నిర్వహించిన ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి. భవాని.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,**
ప్రివెన్షన్ ఆఫ్ ర్యాగింగ్ మీనస్ అనే అంశంపై మంగళవారం భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ భవాని లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో భద్రాచలం డిగ్రీ కాలేజ్ నందు న్యాయ అవగాహన కల్పించారు దీనిలో గౌరవ జడ్జి మాట్లాడుతూ మరియు సోషల్ మీడియాలో పనికిరాని చెత్త విషయాలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారు విద్యార్థులు సోషల్ మీడియాలో మనిషికి తోడ్పడే చాలా విషయాలు ఉన్నవి వాటిని కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా నష్టపోతున్నారు అలా తప్పుదోవ పట్టి మీ మీ భవిష్యత్తును నెలకు నెరవేర్యం చేసుకోవద్దని సూచించారు ప్రేమ మద్యపానం డ్రగ్స్ వలన తెలియని మార్గాల్లోకి పోవద్దు సినిమాలు చూసి ప్రేరణలు వద్దు కేవలం తల్లిదండ్రులు మాత్రమే హీరోలు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జడ్జితో పాటుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ లేగ్లేడ్ కౌన్సిల్ శారద సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భద్రాచలం రామకృష్ణ సీనియర్ అడ్వకేట్ అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ మరియు కళాశాల సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

- టెండర్లు పిలిచే విధంగా చూడాలని ఎమ్మెల్యే కు వినతి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్)జూలై 22,**
ఇల్లందు, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ, ఆధ్వర్యంలో సింగరేణిలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు టెండరు పిలిచి వెంటనే పనులు కల్పించాలని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కి క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి
ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని వారు వివరిస్తూ. కే ఓ సి, జెకె సివిల్, రైల్వే సైడింగ్, సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ తగ్గించకుండా పాత టెండర్ ప్రకారమే పనులు కల్పించే విధంగా సింగరేణి ఉన్నత అధికారులతో మాట్లాడి 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ కార్మికులకు పని కల్పించే విధంగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇల్లందు సోలార్ ప్లాంటులో 10 సంవత్సరాలు టెండరు నాలుగు సంవత్సరాలు అయ్యింది పనిచేయబట్టి. కేవలం కార్మికులందరినీ నైట్ షిఫ్ట్ చేయించాలనే కంపెనీ ఆలోచనను విరమించుకొని మూడు షిఫ్టు నడిచే విధంగా జిఎం గారి తోటి మాట్లాడి ఈ విషయాన్ని పరిష్కరించి 30 మంది సోలార్ కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను రామకృష్ణ చొప్పరి శీను రాజు ప్రేమ్ సింగ్ దల్ సింగ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు
"

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు.





- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి.
- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదు.
- లబ్ధిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి.
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 22,**తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
మంగళవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయం లో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్లు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్ధిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.
ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.
ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు
పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్ధిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు.
రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్ధిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ..
రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఒకవేళ తిరస్కరణకు గురైతే దానికి గల కారణాలను పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. ఐదు రోజుల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలు నివేదికలు అందజేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం మొదలు పెట్టని వారిని గుర్తించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ నిన్న నిర్మాణానికి అవసరమైన సిమెంటు, మరియు స్టీలు ధరలు నియంత్రించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దసలవారీగా డబ్బులు జమ అయ్యే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను హెచ్చరించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవ లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులు సహకారంతో విస్తృతంగా తాటి చెట్లు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పిడి హౌసింగ్ రవీంద్రనాథ్, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా , విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొంచమైనా ఉండాలి.! చెప్పేదానికి చేసేదానికి.

- "బస్సు ఫ్రీనే.! కానీ బస్సు లేదు."
- "భద్రాచలం రాములోరి రోడ్డు గోస."
- "జమాన్లో దేవస్థానం బస్సు తిరిగినప్పుడైనా కనీసం రోడ్లు ఉన్నాయి.2025 లో ఇప్పుడు రోడ్డు లేదు బస్సు లేదు. "
- "ప్రభుత్వానికి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ, ప్రజల అవసరాల మీద లేకపాయే."
- "పథకాలు చెప్పడానికైనా.? లేక అందుతున్నాయో లేదో చూసేది ఏమైనా ఉందా.! ఎమ్మెల్యే సాబ్"
- "ఊర్లో తొడలు కొట్టుకోవడానికె పలు పార్టీల కాకమ్మ కబుర్లు, "
- "వెంకటాపురం - భద్రాచలం జాతీయ రహదారిపై ఇష్ట రాజ్యాంగ నిలిచిన ఇసుక లారీల పార్కింగ్"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**భద్రాచలం రామయ్యను దర్శించుకోవాలి అంటే మళ్లీ రామయ్యే రామసేతు నిర్మించాలేమో, వానర సహాయంతో అనే విధంగా భద్రాచలం జాతీయ రహదారుల ప్రస్తుత దర్శనం. అధికార పార్టీ నాయకుల కలబొల్లి కబుర్లతో రోజులు గడుస్తున్నాయి కానీ, రోడ్డు మరమ్మత్తుల పని మాత్రం ముందుకు కదలడం లేదు. వేసవి కాలంలో ముచ్చట్లతో పబ్బం గడిపిన అధికార యంత్రాంగం, తొలకరి వర్షపు చినుకులు పడగానే రాళ్లవాగు వంతెన పనులను ప్రారంభించింది...
చినుకులతో మొదలైన కాలం, వరద పారేదాకా కదిలింది కానీ. రోడ్డు పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అనే సామెత మాదిరిగా నత్త నడక నడుస్తున్నాయి..
నాయకులు బహిరంగ సభల్లో పలికిన పథకాలకి అమల్లో ఉన్న పథకాల కి పొంతనే లేదు అని. భద్రాచలం రహదారిపై తిప్పలు పడుతూ ప్రయాణిస్తున్న ప్రయాణికుల మాట శైలి... ఇది ఇలా ఉండగా, పోనీ ప్రజా సమస్యలను గూర్చి ప్రజలతో సానుకూలంగా ఉంటామని ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాడుతూ ప్రజా సమస్యని మా సమస్యగా భావించి సమస్యకు పరిష్కార మార్గం ప్రభుత్వం కల్పించే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అవసరమైతే నిరసనకు దిగుతామని హామీలు ఇచ్చే పలు రకాల పార్టీ నాయకులు రోడ్ల ప్రస్తావనపై మొఖం చాటేసారు.. ఈసారి వచ్చేది మా పార్టీయే అనే ధీమాతో ఒక పార్టీ... ఈసారే చివరిసారి ఏమో అనే భయాందోళనకు గురై మరొక పార్టీ... ఏ పార్టీ వచ్చినా మా దందా మాదే అని మరొక పార్టీ.. ప్రజా సమస్య పై పొంతన లేకుండా ప్రవర్తిస్తున్నారు తప్ప. ప్రతిఫలం లేకుండా ఏది చేసేలా లేరు అంటూ భద్రాచలం నియోజకవర్గ ప్రయాణికుల ముచ్చట్లు మండల గ్రామ గ్రామాన వీర విహారం చేస్తున్నాయి... ప్రస్తుతం ఉన్న అధికార ప్రభుత్వం పడుతున్న వర్షపు చినుకులను, రాబోయే వరదలను, ఎలాగో ఆపలేదు.. కనీసం ప్రభుత్వంపై పడుతున్న నిందల సంఖ్యను ఇకనైనా తగ్గించుకోకపోతే స్థానిక ఎన్నికల్లో ప్రజలు వెన్ను చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు...








# కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్)**
**జూలై 22,**మంగళవారం ఇల్లందు సి ఈ ఆర్ క్లబ్ లో జరిగిన కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులపంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరైన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య . ఈ కార్యక్రమం లొ పాల్గొని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు,ప్రతి సంక్షేమ పథకం పేదలకు ఒక్కొక్కటిగ తప్పకుండ అర్హులందరికీ అందుతాయని అన్నారు. లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం లొ ఇల్లందు తహసీల్దార్ కే. రవి కుమార్ , ఇల్లందు డిప్యూటీ తాహసిల్దార్ (సివిస్) యాకుబ్ పాషా , మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగిలాల్ నాయక్, డిసిసి డైరెక్టర్లు నర్సన్న, కోటేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మల పాటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పులి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము,సాంబ మూర్తి, మాజీ ఎంపీటీసీ సురేందర్, మాజీ సర్పంచ్, పద్మ, కాంగ్రేస్ పార్టీ నాయకులు, శారద బాయి,తాటి బిక్షం, ఆంజనేయులు, సూర్యం, శ్రీనివాస్, ఇల్లందు మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కృషి
- మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ వారినీ ఆర్థికంగా చేయుట కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
- మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తాం






**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 22**
మహిళలకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందని ఈ రుణాలతో మహిళలను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్షంగా పనిచేస్తుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని రెడ్ రోస్ ఫంక్షన్ హాల్‌లో ఫరూక్ నగర్, కొత్తూరు,నందిగామ,కొందుర్గు,చౌదరిగుడ, కేశంపేట్ ఆరు మండలాలకు చెందిన మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దేశ ప్రధానిగా పని చేసిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ మహిళలకు ఆదర్శం అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మహిళల పేరు మీద ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందన్నారు. విద్య, వైద్యంకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వడ్డీ లేని రుణాలు మంజూరుకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దాదాపు 1000 కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి మహిళా సంఘానికి 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇచ్చిన రుణాలను ఎవరికి వారు విడగొట్టే పంచుకోకుండా సమిష్టి కృషితో సరైన పద్ధతిలో పెట్టుబడి పెట్టినట్లయితే స్థిరమైన ఉపాధి పొందడానికి వీలు పడుతుందని అన్నారు. అయితే ఈ మహిళా సంఘాల ఉద్దేశించి చివరగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...మహిళా సంఘాలు చురుగ్గా పని చేయాలని కుటుంబం బాగుతో పాటు ఊరు, మండలం, నియోజకవర్గం బాగు, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. మహిళా శక్తి ద్వారా గత సంవత్సరం నుండి మహిళా శక్తి క్యాంటీన్‌లు, స్త్రీ నిధి రుణం, పౌల్ట్రీ పాం, డైరీ ఫామ్,సోలార్ పవర్ ప్లాంట్‌లు, గోదాంలు నిర్వహణ, పెట్రోల బంక్‌లు ఏర్పాటు చేసి వారి ఆర్థిక వృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు.

మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తామని మహిళల జీవితంలో మార్పు తెచ్చే విధంగా మీకు అండగా ఉంటూ ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అందించి వారి ఆర్థికచేయుటకు దోహదపడుతున్నామని అన్నారు. చివరగా రైతులకు పంట పెట్టుబడి సాయం నిధులను తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు.

# కళాశాల భవనం అద్భుతం..మహా అద్భుతం..





**నువ్వు మొండిఘటం.. ఇలాంటివి నీకే సాధ్యం..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై మంత్రి శ్రీధర్ బాబు ప్రశంసల వర్షం.**

**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 22:**
షాద్ నగర్ మున్సిపాలిటీలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణంను పరిశీలిచిన మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే ఉదేశించి శంకరా.. నిత్యం జనాల్లో విహరించే వాడివి.. వాళ్ల సమస్యలు నీకు తెలిసినంతగా ఎవరికి తెలియవు.. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం నిజంగా అద్భుతం.. మహా అద్భుతం.. నువ్వో మొండిఘటం.. ఇలాంటివి నీకే సాధ్యం.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. షాద్ నగర్ పట్టణంలో దాతల విరాళాలకు తన సొంత ఖర్చులను జోడించి ఎమ్మెల్యే వీర్లపల్లి నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ సహకారం లేకుండా ఇంత పెద్ద కళాశాలను నిర్మించాలనుకోవడం నిజంగా ప్రశంసనీయమన్నారు. కళాశాల నిర్మాణంలో సింహ భాగాన్ని తానే ఖర్చు పెడుతూ ఒక యజ్ఞంలో పనిని చేపడుతుండడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ కళాశాలలో అత్యాధునిక వసతులను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అలా చేస్తే ఎమ్మెల్యేగా నీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్ను ఇంతగా ఎందుకు అభినందిస్తారో ఇప్పుడు అర్థమైంది అంటూ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేతో అనడం విశేషం. ఇంత మంచి కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పనిసరిగా హాజరవుతారని స్పష్టం చేశారు. గతంలో కూడా మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ కళాశాలను చూసి ఎమ్మెల్యే సెల్యూట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో మంత్రి కూడా ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం కురిపిచడంతో వీర్లపల్లి అభిమానులు సంతోషపడుతున్నారు..

# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుకు నిరసన గా జంగారెడ్డిగూడెంలో కంభం విజయ రాజు, జెట్టి గురునాథరావు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ. పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు....

**జంగారెడ్డిగూడెం జులై 22 సి కే న్యూస్**
జంగారెడ్డిగూడెం టౌన్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుపై నిరసన మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు జంగారెడ్డిగూడెం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం రోడ్లో రాజా రాణి కళ్యాణమండపం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు మరియు మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ జెట్టి గురునాథరావు, నాయకత్వంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంభం విజయరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చూస్తే వణుకు పుడుతుందని వైఎస్ఆర్ నాయకులు పైన కార్యకర్తల పైన అరెస్టులు దాడులు చేయటం పరిపాటిగా మారిందని చంద్రబాబుకి పాలన చేతకాకపోతే గద్దె దిగాలని సూచించారు. జెట్టి గురునాథరావు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ చేయడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ నాయకులను పార్టీ ప్రజా ప్రతినిధులను అరెస్టు చేసి కేసులు పెట్టి వైఎస్ఆర్ పార్టీని బలహీన పరచాలని చూస్తున్నారని అధికార కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా వైఎస్ఆర్ పార్టీ బెదరదు అని ఆయన అన్నారు మిథున్ రెడ్డి కడిగిన ముత్యం వల్లే బయటికి వస్తారని ఆయనపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని వెంటనే ఆయనను విడుదల చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర పట్టణ అధ్యక్షులు, కర్పూరం గౌరయ్య గుప్త, బి వి ఆర్ చౌదరి, ముప్పిడి శ్రీనివాసరావు, పిపిఎన్ చందర్రావు, బత్తిని చిన్న, చిటికెన అచ్యుతరామయ్య, కుక్కల ధర్మరాజు, కురు రవి, నీకూరి కిషోర్, ఐజి,వీరవల్లి సోమేశ్వరరావు, కత్తి వసంత్, కిరణ్ కుమార్ , జంగారెడ్డిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైకని బాలమ్మను పరామర్శించిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



**సి కె న్యూస్ షాద్ నగర్: జూలై 22 :**కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామానికి చెందిన బైకని బాలమ్మ అనారోగ్యంతో స్థానిక బుగ్గారెడ్డి హాస్పిటల్ లో అడ్మిట్ కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు

# బిజెపి కేశంపేట మండలానికి కన్వీనర్ గా కంచుకోట మహేష్ నియామకం



**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 22:**కేశంపేట మండలం పోమాలపల్లి గ్రామానికి చెందిన కంచుకోట మహేష్ కేశంపేట మండలం కన్వీనర్ గా నియమించడం జరిగింది.తాను మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో యువతను ప్రోత్సహిస్తున్న తీరు చూస్తుంటే చాలా గర్వకారణంగా ఉందని నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని పార్టీ బలోపేతానికి మరియు మండలంలో భారతీయ జనతా పార్టీ జెడ్పిటిసి, ఎంపీటీసీలను గెలిపించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ కు, మరియు షాద్ నగర్ పెద్దలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి,కేశంపేట మండల అధ్యక్షురాలు రాధిక గార్లు కు ధన్యవాదాలు తెలిపారు...

# భళా మాస్టర్ అహ్మద్ ఖాన్ భళా

**నేషనల్ స్టార్స్ ఎక్సలెన్స్ అవార్డు సొంతం చేసుకున్న మాస్టర్ అహ్మద్ ఖాన్**



**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 22:** వైఎంకె అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ పట్టణంలోని గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ లో నేషనల్ స్టార్స్ ఎక్సలెన్స్ అవార్డు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ అవార్డు ఫంక్షన్ లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ను వైఎంకె అకాడమీ మాస్టర్ రూపస్ పాల్,సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా శాలువాలతో సన్మానం చేసి సర్టిఫికెట్ మరియు మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ కాలనుగుణంగా దేశం లో రోజు రోజుకు ఆడవాళ్లు, పిల్లలపై అసాంగిక చర్యలు పెరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ప్రాణ రక్షణ కొరకు కుంగ్ ఫు, కరాటే వంటి విద్యను కచ్చితంగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. కుంగ్ ఫు, కరాటే తో సెల్ఫ్ డిఫెన్స్ తో పాటు మెదడు శక్తి ని, శరీరాన్ని ఆరోగ్య కరంగా ఉంటుందని అన్నారు. తనకు ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మాస్టర్ అహ్మద్ ఖాన్ కు అవార్డు దక్కడంతో షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సోనాల్ కుక్రేజా యొక్క కలర్ ఛాయిస్ ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

# అందాల హద్దులు దాటిన కీర్తి ఆ శృతి మించడం లేదు..!



మహానటి ఫేం కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుంచి స్కిన్ షో కి దూరం గా ఉంటూ వచ్చింది. ముఖ్యంగా సినిమాల్లో అడుగు పెట్టిన కొన్ని సంవత్సరాల పాటు కనీసం నడుము అందాన్ని కూడా చూపించకుండా సినిమాల్లో నటిస్తూ వచ్చింది. కీర్తి సురేష్ కేవలం నటనతో గుర్తింపు దక్కించుకుంటుంది, అందాల ఆరబోత చేయకుండానే ఇంతటి పాపులారిటీని సొంతం చేసుకుంటే ఇక స్కిన్ షో చేస్తే ఏ స్థాయిలో ఈమె స్టార్‌డం దక్కించుకుంటుందో కదా అంటూ చాలా మంది కామెంట్ చేశారు. చాలా మంది చాలా రకాలుగా ప్రయత్నించినా కూడా కీర్తి సురేష్ కెరీర్ ఆరంభంలో స్కిన్ షోకి ఓకే చెప్పలేదు. ఏ ఒక్క సినిమాలో కనీసం చిన్న రొమాంటిక్ సీన్స్‌లో కూడా ఈమె నటించలేదు.

స్కిన్ షోకి, రొమాంటిక్ సీన్స్‌కి దూరంగా ఉండటం వల్ల టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గాయి, కోలీవుడ్‌లోనూ ఈమెకు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కడం లేదు. దాంతో మెల్ల మెల్లగా తాను కూడా రూట్ మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అందుకే స్కిన్ షో కి ఈ అమ్మడు రెడీ అయింది. ఆ మధ్య మహేష్ బాబు హీరోగా వచ్చిన సర్కారు వారి పాట సినిమాలో ఒక మోస్తరు స్కిన్ షో చేసింది. అంతే కాకుండా ఆ సినిమాలో కాస్త మహేష్ బాబుతో రొమాంటిక్ యాంగిల్ ఉన్న పాత్రలో కనిపించింది. కీర్తి సురేష్‌ను ఆ సినిమాలో చూసి చాలా మంది షాక్ అయ్యారు. ఇక బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన బాబీ జాన్ సినిమాతో మరో మెట్టు ఎక్కింది. రొమాంటిక్ సీన్స్, స్కిన్ షోకి ఈ అమ్మడు దాదాపుగా ఓకే చెప్పినట్లే అని దాంతో క్లారిటీ ఇచ్చింది.సౌత్ ఇండియాలోనే కాకుండా ఎక్కడైనా సినిమాల్లో హీరోయిన్స్ అలరించాలంటే ఖచ్చితంగా స్కిన్ షో చేయాల్సిందే, స్టార్ డం దక్కాలంటే రొమాంటిక్ సీన్స్ చేయాల్సిందే. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోల సినిమాల్లో లిప్ లాక్ సీన్స్ కామన్ అయ్యాయి. అందుకే చాలా మంది హీరోయిన్స్ లిప్ లాక్ సీన్స్‌కు ఇష్టం లేకున్నా ఓకే చెబుతున్నారు. ఆఫర్లు రావాలంటే కొన్ని విషయాల్లో చూసి చూడనట్లు ఉండాలని, అన్నింటికి ఓకే చెప్పాలని కొందరు హీరోయిన్స్ అంటూ ఉంటారు. అలా ఉంటేనే ఇండస్ట్రీలో ముఖ్యంగా కమర్షియల్ సినిమాల్లో నటించే అవకాశాలు వస్తాయని అంటారు. కీర్తి మాత్రం అందంగా కనిపించే విషయంలో హద్దులు దాటింది కానీ ముద్దు విషయంలో మాత్రం శృతి మించను అంటోంది.ఒక మోస్తరు వరకు స్కిన్ షో చేయడానికి ఈ అమ్మడు రెడీ అంటోంది. ఇప్పటి వరకు చేసిన దానితో పోల్చితే కీర్తి సురేష్‌ను ఇంకాస్త ఎక్కువగానే స్కిన్ షో లో చూసే అవకాశాలు ఉన్నాయి. కానీ రొమాంటిక్ సీన్స్ ముఖ్యంగా లిప్ లాక్ సీన్స్‌లో ఆమెను చూసే అవకాశం లేదని అంటున్నారు. పెళ్లి తర్వాత సహజంగా హీరోయిన్స్ స్కిన్ షో కి దూరంగా ఉంటారు. కానీ కీర్తి సురేష్ ఇన్నాళ్లు స్కిన్ షో చేయకుడా ఉండి, పెళ్లి అయిన తర్వాత ఇప్పుడు స్కిన్ షోకు ఓకే చెప్పడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కీర్తి సురేష్ ముందు ముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి. త్వరలో ఈమె తెలుగులో విజయ్ దేవరకొండతో సినిమాను చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ విషయమై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరో వైపు తమిళ్, హిందీలోనూ ఈమె ప్రాజెక్ట్‌లు చేస్తూనే ఉంది.



గ్రేస్ మెట్స్ బోల్డ్‌నెస్: దేవియాని శర్మ యొక్క అద్భుతమైన చీర లుక్

# భంగ పడిన చోటే షెభాష్ అనిపించుకున్న పీసీ!

బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కి ఎంతో మంది హీరోయిన్లు వెళ్లారు. ఐశ్వర్యారాయ్, దీపికా పదుకొణే, కరీనా కపూర్, రాణీ ముఖర్జీ, అలియాభట్ ఇలా ఎంతో మంది భామలు హాలీవుడ్ లో సినిమాలు చేసారు. కానీ వారెవ్వరు చేరని హైట్స్ కు ప్రియాంక చోప్రా మాత్రమే చేరింది. నేడు హాలీవుడ్ లో ప్రియాంక చోప్రా స్థానం ఏంటన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అక్కడ వెబ్ సిరీస్ లతో పాటు స్టార్ హీరోలతో కలిసి సినిమాలు సైతం చేస్తోంది. తనకంటూ ప్రత్యేకమైన ఓఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది.

భారతీయ నటీమణులందరికంటే గొప్ప నటిగా హాలీవుడ్ లో సక్సస్ అయింది. మరి ఈ సక్సెస్ కారణం అమెరికాలో తాను ఎదుర్కొన్న అవమానాలు కూడా ఓ కారణమా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది. ప్రియంక చోప్రా కుటుంబానికి ఎలాంటి సినిమా నేపథ్యంలో లేదు.

ఆర్మీ కుటుంబం నుంచి అంచలం చెలుగా సినిమాల్లోకి వచ్చింది. బాలీవుడ్ లో చిన్న గా మొదలైన కెరీర్ హీరోయిన్ వరకూ తీసుకెళ్లింది.అక్కడ నుంచి పాన్ ఇండియా..హాలీవుడ్ అంటూ ఎన్నో సక్సెస్ లు చూసింది. అయితే ప్రియాంక చోప్రా సరిగ్గా 13 ఏళ్ల వయసులో ఉండగానే అమెరికా వెళ్లింది. అక్కడ చదువుకోవాలని తల్లిదండ్రులు పంపిచారు. కానీ అమెరికా స్కూల్లో ఆ వయసులోనే జాతి వివక్షకు గురైంది. తోటి విద్యార్థులు తనని ఓ అంటరాని తనంతో చూసారు. దీంతో పాటు వాతావరణం కూడా నచ్చలేదు. అక్కడ నుంచి వెంటనే తిరిగి ఇండియాకు వచ్చేసింది. అయితే తనను తోటి వారు వింతగా చూడటం అన్నది పీసీ మనసులో ఆనాడే బలంగా నాటుకుపోయింది.దీంతో జీవితంలో ఎదగాలని నిశ్చయించుకుని బాలీవుడ్ సినిమాల్లోకి వచ్చింది. అక్కడ నుంచి హాలీవుడ్ కి వెళ్లింది. ఇప్పుడు అదే హాలీవుడ్ పీసీని చూసి చప్పట్లు కొడుతుంది. గౌరవ మర్యాదలు ఇస్తుంది. ప్రియాంక నటనకే నేడు హాలీవుడ్ దాసోహమైంది. అయితే హాలీవుడ్ లో ఎదిగే క్రమంలో పీసీ భారతీయ విమర్శకుల నుంచి చాలా సవాళ్లే ఎదుర్కుంది. భారతీయ సంస్కృతిని మంటగలపుతోం దని ఎన్నో నోళ్లు విమర్శిం చాయి. అయినా వాటి గురించి ఏనాడు పీసీ మాట్లాడింది లేదు. తన టార్గెట్ వైపే ప్రయాణం సాగించి సక్సెస్ అయింది. ప్రస్తుతం ప్రియాంక చోప్రా ఎస్ ఎస్ ఎంబీ 29 లో హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే.

